Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 18-6-76

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు మధ్యపతివారి వీధిలో డోరు నెం 240 మూహారు 50 అంకణముల స్థలంలో 16 అంకణముల కట్టుబడి యున్న అన్నివసతులుగలయిల్లు అమ్మకమునకు సిద్ధంగావున్నది

వివరాలకు

అదే యింటిలో సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 25

**గొప్ప హస్తసాముద్రికం**

**శ్రీ వి. పుల్లారెడ్డిగారిచే**

మీ భవిష్యత్తు తెలుసుకొని ఆనందించండి మీ హస్తములు పరిశీలించి ఉద్యోగము, వ్యవసాయము, వివాహము, గృహము మొ॥ అన్ని సమస్యలకు సంప్రదించండి స్త్రీలుకూడా సంప్రదించవచ్చును.

పూర్ణా లాడ్జి - రూం నెం 13

ఆర్. ఆర్ స్ట్రీట్ - నెల్లూరు.



“ఇందిరమ్మకు మా దణ్ణాలు చెప్పు నాయనా” అంటున్న శతవృద్ధు మాతంగి సుబ్బమ్మను (కొమ్మనేటూరు) పేదరాలి తలపైన చేయివేసి ఆప్యాయంగా పలుకరిస్తున్నాడు రాజ్యసభ సభ్యుడు ఎన్. జనార్దనరెడ్డి (పాదయాత్రా విశేషా - 5వ పేజీ)

# అందాల తెలుగు నగరంగా రూపొందుతున్న హైద్రాబాదు

**మా హైదరాబాదు విలేఖరి**

సొగసైన కల వెంట్రుకను చూచి మోజుపడి పూర్వం ఒకరాజు ఆ అందాలరాణినే పెళ్ళాడతానని భీష్మించుకొని కూర్చున్నాడని కాశీమజిలీ కథలలో గాబోలు ఒకకథ వుంది. కల్పనాకథలా తోచేదే అయినా అటువంటి వాళ్ళుంటారనేది, కథలు నిజమవుతాయనేది యథార్థ జీవితంలో మనకు గోచరమవుతూనే వుంటుంది.

ఈనాడు అయిదుకోట్ల తెలుగువారి రాజధాని హైదరాబాద్ కథ దానినే పోలి వుంటుంది. నిజాం రాజ్యపాలనలో ఆయన అనుమతిలేక కన్నెత్తి చూడడానికయినా, కాలుమోపడానికయినా వీలుకాని పట్టణమది. ఎందరు వరకూ రాజ్యం హక్కులు విస్తరింపచేయాలని నిజాం, ఆయన సామంతవర్గం కలలు కంటున్న రోజులలో తెలుగువారి దృష్టి హైదరాబాద్‌పై పడింది తెలుగువారిదేనని ఎలుగెత్తిచాటిన చెన్నపట్నం మనకురాదని తెలిసినాక హైదరాబాద్‌పై తెలుగువారి హక్కులకు వాదాలు వెదకడం ప్రారంభించారు.

పోలీసుచర్యనాటికి హైదరాబాద్ కు బొంబాయి, ఉత్తరభారతంతోనే సన్నిహిత సంబంధాలు వేవి. దానికి కారణం యీ నగరంముసల్మానుల ప్రాబల్యంలో అభివృద్ధి పొందడమే. దేశం మొత్తంపై జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటాల ప్రభావంగా అధిక సంఖ్యాకులయిన తెలుగువారిలో రాజకీయ చైతన్యం ప్రసరించింది. హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటంలో వారు ముందు నిలబడ్డారుకూడా.

ధీమంతుడు, ప్రజ్ఞాశాలి అయిన బూర్గుల రామకృష్ణారావు మొదటి ప్రజా మంత్రివర్గానికి నాయకత్వంవహించడంతో తెలుగువారి ప్రాబల్యం స్పష్టమయింది. మూడుదశాబ్దాల భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి హైదరాబాద్ సంస్థానంలో తెలుగువారి అండదండలు దొరికి, సంస్థానం విభజనకు దోహదం చేసింది. అదే విశాలాంధ్ర భావనకు బీజప్రాయమయింది. కమ్యూనిస్టులు అంతకుముందు నుండే ఆనాటి మూడుకోట్ల ఆంధ్రులు ఐక్యరాష్ట్రంలో కలిసి ఉండాలని ప్రచారం చేస్తూవచ్చారు.

కాంగ్రెసువారిలో ప్రకాశం, కాళేశ్వరరావు మొదలయిన ఆంధ్ర ప్రాంత నాయకులు ఇది కమ్యూనిస్టుల భావం అనే విమర్శను ధిక్కరించి విశాలాంధ్ర ఉద్యమాన్ని బలపరిచారు. అయినా అది ఆదర్శ ప్రాతిపదికపైనే సాగింది. విశాలాంధ్ర ఆనాటికి ఒక కమ్మని ఊహ మాత్రమే.

పొట్టి శ్రీరాములు త్యాగం మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అనుకోకుండా జరిగింది. ఉమ్మడి మద్రాసురాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవులు అధిష్టించిన అధికారులు, అనధికారులు ఏనాడూ ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే రాజధానిగాగల మహాపట్టణం ఏర్పాటు చేసుకోవాలని కృషిచేయలేదు. కొందరు మద్రాసు మనకే వస్తుందనుకొని వుండవచ్చు, కొందరికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుందా అని ఉదాసీనత కావచ్చు.

ఏమయినా ఆంధ్ర విశ్వవిద్యాలయం

—కొరకు 6 వ పేజీలో

బాబాల మహిమలు, మహత్తులపై

లక్షరూపాయల ఛాలెంజి ప్రకటించిన

**డా॥ అబ్రహాం టి. కోవూరు**

గారి ప్రసంగం మరియు మ్యాజిక్-హిప్నాటిజం ప్రదర్శన

**25-6-76 టౌనుహాలులో**

**సాయంత్రం 6-30 గంటలకు.**

**నెల్లూరు హేతువాద సంఘం**

19/143 కామాటివీధి, నెల్లూరు.

ప్రవేశం: రూ. 10, 5, 3 టిక్కెట్లు హాలువద్ద.



ఆర్య సంస్కృతీ విలసితుడు, నిరాడంబర శుద్ధ సత్య మానవతావాది, పుత్రకామేష్టి మహాయాగ పునీతుడు

మా బావమరది అయిన

## గండవరం చంద్రశేఖరరెడ్డి

**(వాకాడు)**

ఆప్త బంధు మిత్ర వర్గాన్ని, అశేష అభిమానకోటిని దుఃఖసాగరమున ముంచి తే 13—6—76 దీ ఆదివారం అశ్రుతర్పణ, నిరాజనాది, పుష్పవృష్టితో వాకాడు సువర్ణముఖీ తీరంలో పంచభూతాలలో కలిసిపోయారు.

**వారి ఆత్మకు**

**భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక!**

### వారి ఉత్తరక్రియలు

| | | |
|---|---|---|
| 29—6—76 | మంగళవారం | శిలాప్రతిష్ఠ |
| 30—6—76 | బుధవారం | పందిలి |
| 1—7—76 | గురువారం | శిలోద్వాసన |

**మ. 2.00 గంటలకు అన్నదానం**

వాకాడులో చంద్రశేఖరరెడ్డిగారి స్వగృహమున జరుగును, బంధుమిత్రులెల్లరకు తెలియజేయడమైనది.

— ఇట్లు —

**బుర్లా రాజగోపాలరెడ్డి**

**పొక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి**

# పుత్రకామేష్టి మహాయజ్ఞం నిర్వహించిన పుణ్యమూర్తి

# కీ. శే. గండవరం చంద్రశేఖరరెడ్డి (వాకాడు)

"పుత్రకామేష్టి యజ్ఞము జరుగును. ఎల్లరు విచ్చేసి చూచి ఆనందింప ప్రార్థితులు." అనే ప్రకటన జనంలో పెద్ద సంచలనం కలిగించింది. యువతరం వారిలో కొంతమందికి ఆశ్చర్యంగా, హాస్యాస్పదంగా కనుపించినా, ఎక్కువమంది వయోవృద్ధుల వళ్ళు పులకరించింది, పరవశత్వం కల్గించింది ప్రకటన. ఇది యిప్పటి విషయంగాదు, సుమారు 6 నెలల క్రితం 12-12-75 తేది మొదలు తే 22-12-75 ది పర్యంతం గూడూరు తాలూకా వాకాడు గ్రామంలో కీర్తిశేషులు గండవరం జయరామిరెడ్డిగారి కుమారుడు, సౌమ్యుడు, నిరాడంబర విద్యాధికుడు కీ॥ శే॥ చంద్రశేఖరరెడ్డి, ఆయన భార్య ప్రసూనమ్మ సంతానార్థమై "పుత్రకామేష్టి" యజ్ఞాన్ని చేయ సంకల్పించారు. చంద్రశేఖరరెడ్డి భార్య ప్రసూనమ్మ, పాక్కి రెడ్డివారి ఆడబడుచు, అల్లీపురం శ్రీ పాక్కి రెడ్డి శేషురెడ్డిగారి ద్వితీయ పుత్రిక, శ్రీ పాక్కి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి సోదరి. పాక్కిరెడ్డివారి కుటుంబం జయరామిరెడ్డి కుటుంబముతోపాటు ఎందరినుండి మంచి మారుపేరు ఆర్షసంస్కారం, కట్టుబాట్లు, విద్య సంతరించుకొన్న కుటుంబాలివి. ప్రసూనా చంద్రశేఖరుల వివాహం నవంబరు 1968 సంవత్సరములో జరిగింది. యింతకాలం అన్యోన్యంగా, హాయిగా కాలం వెళ్ళబుచ్చారు. కానీ సంతానం కలుగలేదు. లోకమంత ఆస్తి ఉంటున్నా సంతానం లేని కారణాన అది తీర్చలేకపోయ్యాయి. సంతానాభిలాషతో వారు చూడని డాక్టర్లు, సేవించని దేవళ్ళు, ఆచరించని వ్రతాలంటూ లేవంటే అతిశయోక్తి గాదేమో! ఏ ప్రయత్నమూ ఫలించలేదు; కడకు సంతానసిద్ధి కొరకు వారి దృష్టి పురాణ యుగంవైపు మళ్ళింది. పూర్వం దశరథ



స్వర్గీయ గండవరపు చంద్రశేఖరరెడ్డి




పుత్రకామేష్టి యజ్ఞ దంపతులు ప్రసూన చంద్రశేఖరులు

చక్రవర్తి సంతానం కొరకు "పుత్రకామేష్టి" యజ్ఞముచేసి సంతానాన్ని పొందకలిగినాడు మనమూ "పుత్రకామేష్టి" యాగాన్ని చేసి భగవంతుడి కృపకు పాత్రులమౌదామనే నిర్ణయానికి వచ్చారా దంపతులు. బంధువులు, మిత్రులు సంతోషించి సమ్మతించారు. తర్వాత శ్రీ శ్రీ శ్రీ సమర్థరామదాసులంగారిపీఠం (కర్ణాటక) వారి ఆధ్వర్యంతో కార్యక్రమం రూపొందించబడి తే 12—12—75 ది మొదలు తే 22—12—75 ది పర్యంతం యథావిధిగ అఖండ వైభవోపేతముగా యజ్ఞం జరిపించబడి దినపత్రికల మూలంగా, కరపత్రాల మూలంగా దేశం మారుమూలలకు కూడా వ్యాపించిపోయిన కారణంగా లక్షలాది ప్రజలు సంభ్రమాశ్చర్యాలతో తండోపతండాలుగా వచ్చి, యాగాన్ని దర్శించి పునీతులైనారు. ఇరుగుపొరుగు

—కొరవ 9 వ పేజీలో




చంద్రశేఖరరెడ్డి మాతృశ్రీ



యాగానంతరం బంధుమిత్రాదులచే మంగళవాద్యపూర్వకంగా సన్మానింపబడిన చంద్రశేఖరరెడ్డి-ప్రసూన దంపతులు



యాగానంతరం గ్రామోత్సవ దృశ్యం



యజ్ఞం సందర్భంలో అన్నదానం

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)